Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 26 ఆదివారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 123 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




# ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం



మిగతా 2లో

- లక్ష్యం దిశగా దేశం పయనం
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,జనవరి25(తెలంగాణ వీణ):

ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు..



## ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు

- కేంద్రం నిధులిస్తోంది..మోడీ ఫోటో పెట్టాల్సిందే
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక

2 లో

## ఢిల్లీలో పాగాకు బిజెపి యత్నాలు

వరుసగా మేనిఫెస్టోలు విడుదల

మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

న్యూఢిల్లీ,జనవరి25(తెలంగాణ వీణ):

ఢిల్లీలో గెలుపే లక్ష్యంగా బిజెపి హామీలు గుప్పిస్తోంది. వరుసగా మేనిఫెస్టోలను విడుదల చేస్తోంది. ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బిజెపి తాజాగా మూడో మేనిఫెస్టోను విడుదల చేసింది. వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడో మ్యానిఫెస్టోని విడుదల చేశారు. ఈ మ్యానిఫెస్టోలో బిజెపి ఢిల్లీ ప్రజలకు పలు హామీలిచ్చింది.



మిగతా 2లో



2లో

## రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

ఎంతమంది మరణించినా ఇంత నిర్లక్ష్యమా

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

## కుంభమేళాకు భారీగా తరలి వస్తున్న భక్తులు

73 దేశాలకు చెందిన

దౌత్యవేత్తలు రాక

ప్రయాగరాజ్,జనవరి25(తెలంగాణ వీణ):

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. వైభవంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి విదేశాల నుంచి కూడా భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలోనే 73 దేశాలకు చెందిన దౌత్యవేత్తలు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నట్లు అధికారులు వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్ సహా అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్, కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవియా ఇలా 73 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి రానున్నారు.

## అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..

# అనర్హులకు చోటు దక్కొద్దు

- నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం
- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా
- లబ్దిదారుల ఎంపికపథకాల అమలుపై అధికారులు,
- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పన పథకాల అమలుకు ఆదేశాలు



2లో

## గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి

పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



2లో.




## సనాతన ధర్మం ఓ మహావట వృక్షం

- దానిని చిన్నచిన్న పాదలతో పోల్చలేం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్

2లో.

మొదటి పేజీ తరువాయి

# ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం

ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ ‑ూడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేందప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ‑ూజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

మొదటి పేజీ తరువాయి

# అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు.. అనర్హులకు చోటు దక్కొద్దు

హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ:

గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి

హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# సనాతన ధర్మం ఓ మహావట వృక్షం

ప్రయాగ్‌రాజ్,జనవరి25(తెలంగాణ వీణ):

సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదలతో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పొల్చరాదని సూచించారు. మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. 'మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ట కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి' అని అన్నారు. విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. ' సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది. 2016లో 2 లక్షల 36 వేల మంది భక్తులు అయోధ్యను సందర్శించే 2024లో ఆ సంఖ్య 10 నుంచి 12 కోట్లకు చేరుకుంది' అని తెలిపారు. గత పది రోజుల్లో 10 కోట్ల మంది భక్తులు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించారని, రాబోయే 35 రోజుల్లో ఈ సంఖ్య 45 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఐక్యతా సందేశాన్ని చాటుతోందని, ప్రపంచంలోని నలుమూలల ప్రజలను మహాకుంభ్‌కు ఆహ్వానించామని చెప్పారు. ఇక్కడ అన్నపానాదులు, బసకు ఎలాంటి కొరతా లేదని చెప్పారు. సామరస్యం, కరుణ, అందరూ ఒక్కటేనన్న సందేశాన్ని మహాకుంభ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పనున్నట్టు యోగి తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు

కరీంనగర్,జనవరి25(తెలంగాణ వీణ):

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):

రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య పొలంలో ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నది. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఆత్మహత్యలు పరిష్కారం కావు, బతికుండి కొట్లాడుదాం. అధైర్య పడొద్దు, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పిలుపునిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పోలీస్, శౌర్యపతకాల ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి25(తెలంగాణ వీణ):

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 942 మంది పోలీసు, అగ్నిమాపక, పౌర రక్షణ సిబ్బందికి వివిధ విభాగాల్లో శౌర్య, సేవా పతకాలు అందించనున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. వీటిలో 95 శౌర్య పతకాలు ఉన్నట్లు తెలిపింది. ఈ అవార్డు గ్రహీతలలో పోలీసు, అగ్నిమాపక, హోంగార్డు మరియు సివిల్ డిఫెన్స్ సిబ్బంది, కరెక్షనల్ సర్వీసెస్ సేవల్లో పనిచేస్తున్న వారు ఉన్నారని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మోహరించిన 28 మంది, జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో 28 మంది, ఈశాన్య ప్రాంతంలో ముగ్గురు, ఇతర ప్రాంతాల్లో 36 మందిని గ్యాలంటరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపింది ప్రభుత్వం. 101 రాష్ట్రపతి పతకాలలో 85 పోలీసు సిబ్బందికి, 5 అగ్నిమాపక సిబ్బందికి, 7 సివిల్ డిఫెన్స్, హోంగార్డు సర్వీస్‌లకు 4 పతకాలు కరెక్షనల్ సర్వీసెస్ కి అందించనున్నట్లు తెలిపింది ప్రభుత్వం.

మొదటి పేజీ తరువాయి

# ఢిల్లీలో పాగాకు బిజెపి యత్నాలు

శరణార్థి కాలనీల్లోని ప్రజలకు యాజమాన్య హక్కులను కల్పించడం, దేశ రాజధానిలో 13 వేలు సీల్ చేసిన దుకాణాలను తిరిగి తెరవడం వంటి హామీలను బిజెపి ప్రకటించింది. మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ.. '17 వేలకు పైగా అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్టు మోడీజీ ప్రకటించారు. గతంలో ఈ కాలనీలకు నిర్మాణం, కొనుగోలు లేదా అమ్మకం కోసం అనుమతి లేదు. ఇప్పుడు ఈ కాలనీల్లో వారికి పూర్తి యాజమాన్య హక్కుల్ని కల్పించడం ద్వారా గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ నిబంధనలు, ఢిల్లీలో చట్టాల ప్రకారం ఆ కాలనీల్లో భవనాలను నిర్మించుకునే హక్కు, వాటిని అమ్ముకునే హక్కుకానీ వారికి లభిస్తుంది. ఢిల్లీలో సీల్ చేసిన 13 వేల షాపుల్ని తెరిచేందుకు న్యాయపరమైన సలహాలను న్యాయవాదులతో కలిసి చర్చిస్తాము. దీని కోసం ప్రత్యేకంగా జ్యుడిషియల్ అథారిటీతో ఈ షాపులను తిరిగి ఆరునెలల్లోపు తెరుస్తాము' అని ఆయన అన్నారు. అలాగే ఢిల్లీలో వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి ప్రకటించారు. ఈ వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు కార్మికులు జీవిత బీమా పొందే అవకాశమున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. ‑ూగా, ఢిల్లీలో నిరుద్యోగ యువత కోసం 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు బిజెపి ప్రకటించింది. వందశాతం ఢిల్లీని ఎలక్ట్రిక్ బస్ నగరంగా మార్చనుంది. ఆప్ హయాంలో యమునా నదిని శుభ్రపరచలేదు. తాము అధికారంలోకి వస్తే యమునా నదిని శుభ్రపరుచుతామని బిజెపి తెలిపింది. ఇక మహిళలకు నెలకు 2 వేలు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు బిజెపి హామీ ఇచ్చింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి : బొజ్జ రమేష్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని దళిత జనసమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ మేరకు బొజ్జ రమేష్ మాట్లాడుతూ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. జిహెచ్ఎంసి పరిధిలో 100 కార్పొరేషన్ డివిజన్లలో 20వేల మంది మున్సిపల్ సిబ్బంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ కాలేదని వారికి కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ లలో కార్మికులకు ఎలాంటి రక్షణ పరికరాలను కల్పించక పోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాల్లో అనేకమంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి - సమాన వేతనం చెల్లించాలని పరిశుద్ధ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని,



శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని రాజ్యాంగం సుప్రీంకోర్టు హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోవడం లేదన్నారు. అదే మాదిరిగా స్వీపర్లకు జాడు కట్టలు,రైన్ కోట్లు, స్వెటర్లు,సబ్బులు, చెప్పులు, బట్టలు కొబ్బరి నూనె,స్వీపర్లకు ఇతర సామాగ్రిని అందజే యాలన్నారు. రాత్రి డ్యూటీ చేసేవారికి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం పని ప్రదేశాల్లో రెస్టు రూములు ఏర్పాటు చేయాలని కోరారు.. స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులు గా గుర్తించి వారి సేవలను కొనసాగించాలని వారికి ఆరోగ్య సంక్షేమ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆదివారాలు పండుగ సెలవులు ఇవ్వాలని ఏడాదికి 15 రోజులు క్యాజువల్స్ సెలవులను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

**హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

# 12మందికి పోలీస్ విశిష్ట సేవా మెడల్స్

**హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందులో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది. ఈ పతకాలలో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) మెడల్స్ దక్కాయి. అలాగే తెలంగాణ నుంచి పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఇక ఏపీ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కడాలి అర్జున రావు, వార్డర్ ఉంద్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతాలకు ఎంపికయ్యారు.

# వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

### 18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు

### దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి

### కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్

**హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.








# శ్రీకరి మాహసన హై స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/నాచారం:**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పంతో శ్రీకరి మాహసన హై స్కూల్ ను చైర్మన్ నగులూరి సాయిబాబా స్థాపించారని స్కూల్ ప్రిన్సిపల్ రాజన్ చౌహన్ అన్నారు. హైదరాబాద్ మల్లాపూర్ లో శ్రీకరి మహాసన హై స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు సుచిత్ర రేఖ, పద్మజ రేఖ, ప్రిన్సిపాల్ రాజన్ చౌహన్ మాట్లాడుతూ... కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థుల పైన ఒత్తిడి తెస్తున్నారు... అలా ఉండకూడదు అని సంకల్పంతో పాఠశాల చైర్మన్ నందూరి సాయిబాబా వారి కుమార్తెలు సుచిత్ర రేఖ, పద్మజ రేఖ, గిరిజ రమణి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసి వారిని దేశా అభివృద్ధికి తోడుపడేలాగా తీర్చిదిద్దుతున్నామూ అన్నారు. విద్యార్థుల ఉల్లాసం కోసం క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యలో భాగం చేస్తున్నామని తెలియజేశారు పాఠశాల ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు కావలసిన సందర్భంగా ఈరోజు పాఠశాల ఆవరణంలో మొదటి వార్షికోత్సవం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాచారం ఇనిస్పెక్టర్ రుద్వీర్ కుమార్,4వ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,5వ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.











# నేడు మందు, మాంసం దుకాణాలు బంద్

**వరంగల్,జనవరి25(తెలంగాణ వీణ):**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.

# నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

**హైదరాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పపూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం పీపుల్స్‌ఎ÷-లాజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



# కరాటే విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్టులు

**తెలంగాణ వీణ/నాచారం:**

విక్టరీ షోటో ఖాన్ కరాటి అసోసియేషన్ -డు ఇండియా ఆధ్వర్యంలో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ నాచారంలో కరాటి బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. శివ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిషాత్ అంజుమ్, చీఫ్ ఎగ్జామినర్ మల్లికార్జున్ గౌడ్, ఎగ్జామినర్ మహేష్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. వారు పట్టుదలతో, నైపుణ్యంతో, ఆత్మవిశ్వాసంతో కఠిన శిక్షణ తీసుకొని పసుపు, నారింజ బెల్టులు అందుకున్నారు. ఈ సందర్భంగా అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గారైన శివ కుమార్ మాట్లాడుతూ... కరాటి ప్రాముఖ్యత గురించి వివరించి, శారీరక, మానసిక లబ్ధి పొందడానికి ఈ కరాటి విద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్త గా బెల్టులు పొందిన విద్యార్థులు ఎంతో ఆనందంతో, గర్వంగా పసుపు నారింజ బెల్టులను అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ నాచారం లో కరాటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డి. విగ్నేష్, రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.












# ఆత్మీయ సన్మాన సభ...

**తెలంగాణవీణ , కీసర :**

నాగారం మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలోని కాలనీ అసోసియేషన్స్ నాగారం మున్సిపల్ కౌన్సిల్ సమయం ముగుస్తున్నందున వారు చేసిన సేవలకు గుర్తుగా ఈరోజు సత్యనారాయణ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆత్మీయ అభినందన సన్మాన సభ నిర్వహించారు . కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ , నాగారం మున్సిపాలిటీ కౌన్సిలర్ల, కో ఆప్షన్ సభ్యులకు సన్మానం చెశారు. ఈ కార్యక్రమంలో కాలనీల ప్రసిడెంట్ మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, శ్యాంసుందర్ బాలయ్య, సదానందం , కాలనీల ప్రతినిథులు గౌస్ పుండరీకం వెంకటేశం, కావేరి, మోహన్ రావు అమరేందర్ రవీందర్ భాను చరణ్ బాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, కిషోర్ త్యాగరాజు, వెంకటేష్. దామోదర్ రెడ్డి భాస్కర్ లు పాల్గొన్నారు




## గాంధి భవన్ లో

# తెలంగాణా ఆదివాసీ సమావేశం

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ఆదివాసి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం గాంధీ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో మొన్న నాగార్జునసాగర్ లో ఏఐసిసి డైరెక్షన్ లొ మహేష్ కుమార్ ఆశీర్వాదంతో జరిగిన వారం రోజుల ట్రైనింగ్ క్యాంప్ మీద సమీక్షించి భవిష్యత్తులో జిల్లాల స్థాయిలో జరగబోయే ట్రైబల్ ట్రైనింగ్ క్యాంపు లమీద చర్చించడం జరుగింది. అదేవిధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చినటువంటి హామీల మీద చర్చించి ఇప్పటిదాకా అమలైనటువంటి పథకాలు ముందు అమలు కావలసినటువంటి పథకాలు పై స్పష్టతతోని ముఖ్యమంత్రి ని ఉపముఖ్యమంత్రి ని కలిసి వినపత్రి పత్రం సమర్పించాలని నిర్ణయించడం జరిగింది. కార్యక్రమంలో నిజామాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ పి కేతావత్ యాదగిరి తొ పాటు వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నా రు.



# దేవర యాంజాల్ అభివృద్ధి కి కృషి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా:**

తూంకుంట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తుందని కౌన్సిలర్ ఈ ఉమా శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుదేవరయాంజాల్లో శనివారం రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరయాంజాల్ గ్రామంలో ఇప్పటికే సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, కౌన్సిలర్లు నర్సింగ్గారావుగౌడ్, యాదమ్మనర్సింగ్రావు, అనిల్ రెడ్డి , రామ్మోహన్ రావు, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# తాగుబోతుల భర్తలను భరించలేక ఒక్కటైన ఇద్దరు మహిళలు

**గోరఖ్‌పూర్,జనవరి25(తెలంగాణ వీణ):**

భర్తలు పరమ తాగుబోతులు కావడంతో విసుగుచెందిన ఇద్దరు మహిళలు ఒక్కటయ్యారు. ఈ ఘటన యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగింది. కవిత అనే ఓ మహిళ.. గుంజా అలియాస్ బబ్లూ అనే మరో మహిళను పెళ్లాడింది. డియోరియోలో ఉన్న చోటీ కాశీ శివాలయంలో ఆ ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ ఇద్దరు మహిళల మధ్య పరిచయం ఏర్పడింది. అయితే భర్తలు తాగుబోతులు కావడంతో.. ఆ ఇద్దరు చాలా దగ్గరయ్యారు. తాగుబోతు భర్తల వల్ల ఇద్దరూ గృహహింసకు గురయ్యారు. ఆ బాధలు తట్టుకోలేక .. తమ మధ్య ఉన్న పరిచయాన్ని పరిణయంగా మార్చుకున్నారు. గుంజా అనే మహిళ.. పెళ్లి కుమారుడిలా మారింది. కవిత నుదిటిపై ఆమె సింధూరం పెట్టింది. దండలు మార్చుకున్నారు. గుడిలోనే ఏడు అడుగులు కూడా నడిచారు. తమ భర్తలు ఎప్పుడూ తాగి వచ్చి తమను వేధించేవారన్నారు. ఆ టెన్షన్ తట్టుకోలేక.. ప్రశాంతమైన ప్రేమ జీవితాన్ని గడపాలనుకుంటున్నట్లు ఆ మహిళలు తెలిపారు. ఓ జంటగా గోరఖ్‌పూర్‌లో జీవిస్తామన్నారు. త్వరలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకోనున్నారు. చాలా సాదాసీదాగా పెళ్లి జరిగినట్లు ఆలయ పూజారి ఉమా శంకర్ పాండే తెలిపారు.

## విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలి..

# బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాలలో ప్రతిభ కనబరచాలని, విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ అన్నారు. శనివారం న్యూ బోయిన్ పల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో షెడ్యూల్ ప్రకారం తల్లిదండ్రుల సమావేశంతో పాటు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంపన ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ లో అనేక స్టాల్స్ ను ఏర్పాటు చేసినందుకు, విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కు ఎప్పుడు ఏ అవసరమున్న నా వంతు సహాయ ,సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాముండేశ్వరి, ఉపాధ్యాయులు కల్పన, లక్ష్మి, గాయత్రి, ఉదయ, ఇందిర, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాన్ పాక్ షాహీద్

## - ముస్లిం సోదరుల అరుదైన పండుగ

**తెలంగాణ వీణ,మహబూబాబాద్:**

డోర్నకల్ ముస్లిం సోదరుల గుండ్ల దర్గా (తీన్ పత్తర్)మధ్యాహ్నం గంధం (ఫాతియాకాని) జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ముస్లిం పెద్దలు తెలియజేశారు. అనంతరం విందు భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా మాట్లాడుతూ కుల మతం లేకుండా జాన్ పాడు సైదులు దర్గా దగ్గర కొచ్చి కోరుకున్న మొక్కులు తీరుస్తాడని గత 100 సంవత్సరాల నుండి దర్గా దగ్గరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ప్రజలు ఆనవాయితీ ప్రకారం హిందూ ముస్లిం భాయి భాయిగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు మున్నా, అబ్దుల్లా, యాకుబ్, సలీం అండ్ బ్రదర్స్, గఫూర్, బషీర్, తదితరులు పాల్గొన్నారు





# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి - చైర్మన్ చంద్రారెడ్డి

**తెలంగాణవీణ , కీసర :**

ఓటు హక్కు ప్రతి ఒక్కరూ పొందాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలోని జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. రాంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో కొత్త ఓటర్లను కమిషనర్ భాస్కర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీను, ప్రధానోపాధ్యాయుడు సురేష్, బిఎల్ ఓలు విద్యార్థులు పాల్గొన్నారు.



# 38 వ జాతీయ క్రీడల్లో తెలంగాణ ముందజంలో ఉండాలి

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

38 వ జాతీయ క్రీడల పోటీల్లో పాల్గొంటున్న తెలంగాణ కంటింజెంట్ బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.పోటీల్లో పాల్గొంటున్న 22 క్రీడలకు సంబంధించిన 218 మంది ఆటగాళ్లు38వ జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న తెలంగాణ కంటింజెంట్ కి డిప్యూటీ చీఫ్ డిమిషన్ గా వ్యవహరిస్తున్న కే మహేశ్వర్ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్ల బృందంతో పాటు మహేశ్వర్ కి టిపీసీసీ చీఫ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. పోటీల్లో ఆటగాళ్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. పాయింట్ల పట్టికలో తెలంగాణ ముందంజలో ఉండాలని కోరారు. ఉత్తరాఖండ్ లో ఈనెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు పోటీలు జరగనున్నాయి. రాష్ట్రం నుంచి 22 క్రీడలకు సంబంధించిన 218 మంది ఆటగాళ్లు ఆయా విభాగాల్లో పోటీపడబోతున్నారు. ఈ పోటీల కోసం 11 మంది ప్రభుత్వ ప్రతినిధుల బృందం ఆటగాళ్లతో కలిసి వెళ్లనుంది.



# గణతంత్ర దినోత్సవానికి కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లు పూర్తి,....

## వేడుకల ఏర్వాట్లు పరిశీలన ...

**తెలంగాణవీణ , మెడ్చల్ జిల్లా ప్రతినిధి :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆదివారం జరగనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి చేశారు శనివారం శామీర్పేట కలెక్టరేట్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసారు. పతాకావిష్కరణ మొదలుకొని... సభావేదిక, సభాస్థలి, ఆవరణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు . అలాగే గణతంత్ర దినోత్సవానికి కలెక్టరేట్కు వచ్చే వీఐపీలు, అధికారులు, మీడియా ప్రతినిధులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటితో పాటు కుర్చీలు టెంట్లు, సభా వేదిక అలంకణ పను పూర్తయ్యాయి.





# నేడు రాష్ట్రంలో 4 సంక్షేమ పథకాలు అమలు.

## నీటి పారుదల, పౌర సరఫరాల -శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి.





**తెలంగాణ వీణా హైదరాబాద్**

75వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో 4 సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాంమని.దేశంలోనే ఒక విప్లవాత్మక పథకాలు అమలు కాబోతున్నాయని నీటి పారుదల.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పేర్కొన్నారు.10 ఏళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదు.. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం..రేషన్ కార్డులు ఇవ్వడంతోపాటు ప్రతి వ్యక్తికి సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.ఇప్పటి వరకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు మా ప్రభుత్వాన్ని విమర్శిండం అవివేకం.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత గొప్ప పథకాలు అమలు చేయడం లేదన్నారు.ఆర్థిక ఇబ్బందులున్న కూడా ప్రభుత్వం ఇంత గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు అభినందించాల్సిన ప్రతిపక్షాలు విమర్శలు చేయడం వారి అవివేకానికి పరాకాష్ట మన్నారు. ఈరోజు నుంచి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు కాబోతోందన్నరు.ప్రజలకు, లబ్ధిదారులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

## గంగాజలంతో వచ్చిన మెస్రం వంశీయులు

## భారీగా ఏర్వాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం

**ఆదిలాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

ఆదిలాబాద్ జిల్లా కేస్తాపూర్‌లో నాగోబా జాతర సందడి నెలకొంది. ఏటా నిర్వహించే ఈ జాతరకు వేలాదిగా గిరిజనులు తరలివస్తారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారు. ఈ నెల 28న రాత్రి మహాపూజ, 31న ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పక్కగా ఏర్పాట్లు చేసింది. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, త్రై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన శాఖలకు సంబంధించిన





విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహ జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, ఖిఅ బస్ లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతర లో హోటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆహారం కలుషితం కాకుండా, నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆహారాభద్రతా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# కుంభమేళాలో సన్యాసం తీసుకున్న నటి

**న్యూఢిల్లీ,జనవరి25(తెలంగాణ వీణ):**

అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకుంది. జనవరి 24న మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్ గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమత నందగిరిగా మార్చుకుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రతారగా వెలుగు వెలిగింది మమత కులకర్ణి. తాను నటించిన కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది.



తెలుగులో కూడా ప్రేమ శిఖరంతో పాటు మోహన్ బాబు హీరోగా వచ్చిన దొంగా పోలీస్ చిత్రంలో నటించింది ఈ భామ. అయితే సడన్‌గా తాను నటనకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది. ఇక 20 ఏండ్ల క్రితం నటనను వదిలేసి విదేశాల్లో వెళ్లి స్థిరపడింది మమత.. తాజాగా మహకుంభమేళలో కనపడడం.. సన్యాసం తీసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.

# నిగ నీడలో దేశరాజధాని

## కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు

## 15000 మంది పోలీసుల మోహరింపు..70 కంపెనీల పారామిలటరీ బలగాలు

**న్యూఢిల్లీ,జనవరి25(తెలంగాణ వీణ):**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్ఆర్ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరి రక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుం దన్నారు. సంసిద్ధతను నిర్ధారించడానికి హొటల్స్, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

## కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

### కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా

### బండి సంజయ్ సమక్షంలో బీజేపీలోకి..

**కరీంనగర్,జనవరి25(తెలంగాణ వీణ):**

కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కి బిగ్‌షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా చేశారు. శనివారం బీజేపీలో చేరనున్నారు మేయర్ సునీల్‌రావు. మేయర్‌తోపాటు మరో 10మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. బండి సంజయ్ సమక్షంలో వీళ్లంతా బీజేపీ గూటికి చేరబోతున్నారు. బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు. అవినీతిని భరించలేకే పార్టీ వీడుతున్నట్టు చెప్పారు. రివర్ ఫ్రంట్, స్మార్ట్ సిటీ.. ఇతర పనుల్లో అవినీతి జరిగిందని..ఆ అవినీతి నేత పేరును త్వరలోనే వెల్లడిస్తానన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా తన చేతిలో ఉందంటోన్న సునీల్‌రావు.. అవసరం వచ్చినప్పుడు గుట్టు విప్పుతానని టీవీ9తో చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. బీఆర్ఎస్‌కు 24 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో పది మంది పార్టీ వీడారు. దీంతో బీఆర్ఎస్ బలం 14కు పడిపోనుంది. బీజేపీకి ఇప్పటివరకు 16 మంది కార్పొరేటర్లు ఉండగా బీఆర్ఎస్ నుంచి 10 మంది చేరుతుండటంతో కమలం పార్టీ బలం 26కు చేరుతుంది. కాంగ్రెస్‌కు 12 మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 8 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈనెల 26తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. ఈ సమయంలో మేయర్, కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్‌కు తనకు గ్యాప్ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వలసలు మొదలవడం కరీంనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కమలం పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది.



## మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు

### స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### : ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్,జనవరి25(తెలంగాణ వీణ):**

స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. భూతిక దాడులు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నన్నపనేని నరేందర్ అన్నారు. కొండా సురేఖకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు. వరంగల్‌లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పట్టణంలో కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిట


## వైభవంగా నాగోబా జాతర

**ఆదిలాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

ఆదివాసీల ఆరాధ్య దైవం, మెస్రం వంశీయుల కులదైవమైన కేస్లాపూర్ నాగోబా భక్తుల పూజలు అందుకొనున్నాడు. వారం రోజులపాటు భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిటలాడనుంది. పుష్య అమావాస్య రోజున అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబా అభిషేకం తర్వాత మహాపూజ ప్రారంభించి నాగోబా జాతర ప్రారంభం కానుంది. అందుకోసం మెస్రం వంశీయులు ఈనెల 10వ తేదీన కేస్లాపూర్ నుంచి గంగాజల పాదయాత్ర చేపట్టి వందల మైళ్ళ కాలినడకన గోదావరిలోని హస్తలమడుగు వద్దకు చేరుకుంది. పవిత్ర గంగాజలాన్ని సేకరించి తిరుగు ప్రయాణంలో ముందస్తుగా చేపట్టిన ఆచార సాంప్రదాయాల్లో మొదటి ప్రధాన ఘట్టాన్ని పూర్తిచేసుకుని ఇంద్రవెల్లిలో ఇంద్రాదేవికి మహాపూజ నిర్వహించారు. ఆపై కాలినడకన పవిత్ర గంగాజలంతో మెస్రం వంశ పెద్దలు వారి వెంట మేస్రం వంశ కుటుంబాలు ఎడ్లబండ్లతో కుటుంబ సమేతంగా కేస్లాపూర్ లోని మర్రిచెట్ల వద్దకు చేరుకున్నారు. శనివారం నుంచి రెండు రోజులపాటు మర్రిచెట్ల వద్దనే బస చేసి సాంప్రదాయ ఆచార కార్యక్రమాలను కొనసాగిస్తారు. ఈనెల 28వ తేదీ నాడు కేస్లాపూర్ లోని నాగోబా ఆలయ ప్రాంగణంలోని గోవాడ వద్దకు చేరుకుని, గంగాజలంతో నాగోబా ఆలయానికి మెస్రం వంశీయులు చేరుకుంటారు. ఆలయ శుద్ధి తర్వాత అర్ధరాత్రి నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి మహాపూజ ప్రారంభించనున్నారు. అనంతరం నాగోబా జాతర ప్రారంభం కానుంది. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా







అడిగి తెలుసుకున్నారు.

**త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఆయా ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారని అన్నారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహ జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, బస్‌లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతర లో హోటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆహారం కలుషితం కాకుండా, నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆహారాభద్రతా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 28న రాత్రి మహాపూజ, 31న ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందనీ, అధికారులు అన్ని చర్యలు చేపట్టి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆలయ కమిటి సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి రైతుభరోసా

### - అసలుసిసలు రైతులకే పథకం - ఆశగా చూస్తున్న జిల్లా రైతాంగం

**నిజామాబాద్,జనవరి25(తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు పక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు.వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు పక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబిజాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు. అనంతరం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు. ఇలా గుర్తించిన వాటిని గ్రామసభలో వినిపించి ఆమోదం తీసుకున్నారు. ల్గ÷తు భరోసా పథకం విషయంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం రూ.2 లక్షల రుణమాఫీ మాదిరి కాకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలున్నా అందించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా మొదట ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని మాట తప్పి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామంటుందని, నామ్‌కే వాస్తేగా కాకుండా అర్హులైన రైతులందరికీ ఈ సాయం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు భరోసా ఇవ్వమని ముందే తేల్చారు. ఈ క్రమంలో నేటినుంచి భరోసా పథకం అమల్లోకి రానుంది.

## గణతంత్ర వేడుకులకు రానున్న ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

**న్యూఢిల్లీ,జనవరి25(తెలంగాణ వీణ):**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో భారత్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇందు కోసం ఆయన ఇప్పటికే భారత్ విచ్చేశారు. ఆయనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. భారత్ ప్రతిపాదన కారణంగానే సుబియాంటో పాకిస్థాన్ పర్యటనను రద్దు చేసుకున్నారు. అయితే తొలిసారిగా ఇండోనేషియా ఆర్మీకి చెందిన బృందం కూడా ఈ వేడుకలో కవాతు చేయనుంది.భారత పర్యటనలో భాగంగా సుబియాంటో ఇండియాతో ఇంధన భద్రత, ఆరోగ్య భద్రత, రక్షణ రంగంతో సహా పలు అంశాలపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మరోవైపు ఆదివారం(జనవరి 26) జరగబోయే 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. వేడుకలను సజావుగా నిర్వహించేలా ఎర్రకోట చుట్టూ వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలు, నగర ప్రజల అవసరార్థం అంతటా 35 హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. నగరం చుట్టూ దాదాపు 15వెల మంది పోలీసులు మోహరించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటో భారత పర్యటనపై గతంలోనే ఉత్కంఠ నెలకొంది. ప్రోబోవో సుబియాంటో భారత్‌లో పర్యటించిన తర్వాత పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారు. ఈ కారణంగా, భారతదేశం ముఖ్య అతిథి పేరును ప్రకటించడంలో ఆలస్యం చేసింది. ప్రోబోవో సుబియాంటో తన భారత పర్యటన తర్వాత నేరుగా పాకిస్థాన్‌కు వెళ్లాలని అనుకున్నారు. అందుకు భారత్ దౌత్య నీతి ప్రదర్శించడంతో సుబియాంటో పాకిస్థాన్ పర్యటన రద్దు చేసుకున్నారు.

# ముంబైకి ఊహించని పరాజయం

## జమ్మూ కశ్మీర్‌తో తలపడ్డ ముంబై

## ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమి

ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024–25లో ముంబైకి ఊహించని పరాజయం ఎదురైంది. జమ్మూ కశ్మీర్‌తో శనివారం ముగిసిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ముంబైకి ఇది రెండో పరాజయం. వరుస విజయాలతో జోరు మీదున్న ముంబైకి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీఎంట్రీ నష్టం చేసింది. అతనితో పాటు స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా బరిలోకి దిగడంతో ఫామ్‌లో ఉన్న 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్‌ను పక్కనపెట్టారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ దారుణంగా విఫలమయ్యారు. 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జమ్మూ కశ్మీర్ 49 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసి గెలుపొందింది.' అంతకుముందు 274/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ముంబై 290 పరుగులకు ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్(135 బంతుల్లో 18 ఫోర్లతో 119) సెంచరీతో రాణించగా.. తనూష్ కోటియన్(136 బంతుల్లో 6 ఫోర్లతో 62) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కానీ జమ్మూ కశ్మీర్ బ్యాటర్లు సమష్టిగా రాణించి సంచలన విజయాన్ని అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై 120 పరుగులకే కుప్పకూలింది. అనంతరం జమ్మూ కశ్మీర్ 206 పరుగులు చేసి 86 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ఈ ఆధిక్యం ఆ జట్టుకు కలిసొచ్చింది. గ్రూప్‌లో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన ముంబై 3 మ్యాచ్‌లు గెలిచి మరో రెండింటిలో ఓటమిపాలైంది. ఓ మ్యాచ్ డ్రా అయ్యింది. ఈ గ్రూప్‌లో జమ్మూ కశ్మీర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.



# చెన్నై మ్యాచ్ కి జట్టులో 2 మార్పులు

## నితీశ్ రెడ్డి, రింకూలకు దక్కని చోటు

చెన్నైలో ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టీ20లో టాస్ నెగ్గిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. తొలి టీ20లో నెగ్గిన భారత్ ఈ మ్యాచ్ లోనూ విజయం సాధించి, సిరీస్ లో ఆధిక్యాన్ని 2–0తో చేసుకోవాలని భావిస్తోంది. అయితే పక్కటెముకల నొప్పితో నితీశ్ రెడ్డి టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. రింకూ కూడా గాయంతో దూరమయ్యాడు. వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చారు. ఇక, ఒకరోజు ముందే తుదిజట్టును ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టులో రెండు మార్పులు చేసింది. జాకబ్ బెతెల్ స్థానంలో జేమీ స్మిత్ పేసర్ గస్ అట్కిన్సన్ స్థానంలో బ్రైడెన్ కార్స్ ను జట్టులోకి తీసుకుంది. పేస్ దళాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకుగాను ఈ మార్పు చేసినట్లు కనిపిస్తోంది. తొలి మ్యాచ్ లో భారీగా పరుగులు సమర్పించుకున్న అట్కిన్సన్ పై అందుకే వేటు వేసింది. పొట్టి ఫార్మాట్లో భారత్ కు అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు ఇరుజట్ల మధ్య 25 మ్యాచ్ లు ఆడగా, 14 టీ20లను భారత్ నెగ్గగా, 11 మ్యాచ్ ల్లో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇక కోల్కతాలో జరిగిన మ్యాచ్ లో ఆరంభంలో వికెట్ నుంచి లభించిన మద్ధతుతో భారత బౌలర్లు రెచ్చిపోయారు. ఫైర్ పవర్ తో కూడిన జోస్ బట్లర్ సేనను కట్టడి చేశారు. ముఖ్యంగా వరుణ్ చక్రవర్తి ప్రత్యర్థి బ్యాటర్లకు కొరకరాని కొయ్యలా మారాడు. మూడు కీలకమైన వికెట్లు తీసి సత్తా చాటాడు. అలాగే ఆరంభంలోనే రెండు వికెట్లు తీసిన అర్షదీప్ సింగ్.. ఇంగ్లాండ్ ను కట్టడి చేశాడు. అలాగే 97 వికెట్లతో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లోనే వంద వికెట్ల మార్కును చేరుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. దీంతో ఈ వంద వికెట్ల క్లబ్బులోకి ప్రవేశించిన తొలి భారత బౌలర్ గా నిలవనున్నాడు. ఇక బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ సమయోచితంగా రాణించాడు. గత కొంతకాలంగా ఏ ఫార్మాట్ అయిన దూకుడైన ఆటతీరుతో వార్తల్లో నిలవడం ఇంగ్లాండ్ కు ఆనవాయితీగా వస్తోంది. ఐదు టీ20ల సిరీస్ కు ముందు ఆ జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ ఫియర్లెస్ క్రికెట్ ఆడతామని హెచ్చరికలను భారత జట్టుకు పంపాడు. అయితే కోల్కతాలో జరిగిన మ్యాచ్ లో మాత్రం ఇంగ్లాండ్ బ్యాటర్లు తేలిపోయారు. బట్లర్ ఫిఫ్టీ చేయడం మినహా మిగతా బ్యాటర్లు రాణించలేకపోయారు. హ్యారీ బ్రూక్ మాత్రమే రెండంకెల స్కోరును చేరగా, మిగతావారు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. దీంతో ఈ మ్యాచ్ లో తమ బ్యాటింగ్ పవర్ ను రుచి చూపించాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. జట్టులో హిట్టర్లకు లోటేం లేదు. లియామ్ లివింగ్ స్టన్, జోస్ బట్లర్, బ్రూక్, డకెట్ తదితర హిటర్లకు లోటేం లేదు. ఇక బౌలింగ్ లో జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, ఆదిల్ రషీద్ లతో పటిష్టంగా ఉంది. ఈ మ్యాచ్ లో నెగ్గి సిరీస్ సమం చేయడంతోపాటు గతేడాది టీ20 ప్రపంచకప్ సెమీస్ లో భారత్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది. భారత్ ప్లేయింగ్ లెవన్ : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, తిలక్ వర్మ, హార్ధిక్ పాండ్య, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్.ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్ : జోస్ బట్లర్ (కెప్టెన్), డకెట్, బ్రూక్, లివింగ్ స్టన్, జేమీ స్మిత్, ఫిల్ సాల్ట్, జేమీ ఒవర్టన్, బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్



# రోహిత్ కోసం ఆయుష్ త్యాగం

ఓ మ్యాచ్ లో సెంచరీ బాదితే, ఆ క్రికెటర్ కు కచ్చితంగా తదుపరి మ్యాచ్ లో అవకాశం దక్కే ఛాన్స్ ఉంటుంది. కానీ ఓ ఆటగాడికి మాత్రం అలా జరగలేదు. అతడు సీనియర్ క్రికెటర్ కోసం తన స్థానాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది. అదీనూ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కోసం. రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూకశ్మీర్– ముంబయి మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టు తరఫున ఓపెనర్ గా కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగాడు. అతడితో పాటు భారత యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఈ జట్టుకే ప్రాతినిథ్యం వహించాడు. రహానె కెప్టెన్సీలో వీరిద్దరు బరిలోకి దిగారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో వీరిద్దరూ రాణించలేకపోయినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పర్వాలేదనిపించారు. ఈ క్రమంలోనే రోహిత్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్ వదులుకోవాల్సి వచ్చింది. దీంతో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే తాజాగా ఈ విషయంపై మాట్లాడిన ఆయుష్.. రోహిత్ కోసం ఇష్టంతోనే స్థానం వదులుకున్నట్లు తెలిపాడు. "రోహిత్ శర్మ ఆటను చూస్తూ పెరిగాను. టీవీల్లో అతడి బ్యాటింగ్ ఎంజాయ్ చూశా. ఇప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నాడు. ఇది చాలా ఆనందంగా ఉంది. నా మెంటార్ తో ఉండటం ఓ ప్రత్యేకమైన అనుభూతి. ఎన్నో విషయాలను నేర్చుకుని ముందుకు వెళ్తాను" అని ఆయుష్ అన్నాడు. ఆయుష్ కెరీర్ లో ఇప్పటి వరకు 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లను ఆడాడు. గతేడాది అక్టోబర్ లో ముంబయి జట్టు తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్ లోకి అరంగేట్రం చేశాడు. రెండు శతకాలు, ఓ అర్ధ శతకం, ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 135.50 స్ట్రైక్ రేట్ తో, 65.42 యావరేజ్ తో 458 పరుగులు చేశాడు.



# రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు : నిధి అగర్వాల్

నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



## మా అమ్మకు హార్ట్‌స్ట్రోక్ రాలేదు బాగానే ఉంది : దిల్‌రాజ్

ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ దాడుల నేపథ్యంలో అతడి తల్లి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై మీడియా ముందు స్పందించారు దిల్ రాజు. ఐటీ దాడులు జరుగుతున్న క్రమంలో నేను అధికారులతో ఉండగా.. ఈ నెల 19న అమ్మకి దగ్గు, జలుబు ఎక్కువయ్యి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి ట్రిట్‌మెంట్ తీసుకొని ఇంటికి వచ్చింది. అయితే ఇంటికి వచ్చిన అనంతరం సడన్‌గా దగ్గు ఎక్కువ అవ్వడంతో మళ్లీ వెంటనే ఆసుపత్రికి తరలించాం. కానీ ఈ విషయంలో కొన్ని మీడియా ఛానల్స్ ఆమెకి హార్ట్ ఎటాక్ అని.. ఇంకెదో అని రాశారు. అవేం లేవు. ఆమె ప్రస్తుతం బాగానే ఉంది. ప్రస్తుతం ఆమె వయస్సు 81 ఏండ్లు. రెండు రోజులు ఆసుపత్రిలో ఉంది. ఇప్పుడు డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వస్తున్నారు. లంగ్స్ ఇన్ఫెక్షన్ పెరగడం వలన దగ్గు ఎక్కువ అయ్యింది తప్ప ఇంకేం కాలేదు. మీడియాకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న తప్పుడు వార్తలను ప్రచారం చేయకండి అంటూ దిల్ రాజు తెలిపాడు.

## తిరుమలను దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.



## డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. ఈ సినిమాతో దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. ఆ తర్వాత యీథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. పిచ్చైక్కారన్ (తెలుగులో బిచ్చగాడు) సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమా హిట్ కావడంతో సాట్నాకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బిచ్చగాడు సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేసిన డిస్ట్రిబ్యూటర్ కార్తీతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. కొన్నాళ్లకు వీరిద్దరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి పెళ్లిపై అప్పట్లో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. అప్పటికే ఒప్పుకున్న సినిమాలను వదిలేసి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కు సిద్ధపడింది. ఈ దంపతులకు కిరణ్ కార్తిక్ అనే బాబు ఉన్నాడు. ప్రస్తుతం సాట్నా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.





## ఆకట్టుకుంటున్న అదితి ఫొటోలు

స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫేమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహెూ జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫేమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రెస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written